నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను పరిశీలన

- అదనపు ఎస్పీ రాములు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ఉదయం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు అదనపు ఎస్పీ రాములు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా లోని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.మొత్తం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో రెయిన్ బో స్కూల్, ఎస్.వి.ఎస్.మెడికల్ కాలేజి,ఎం.వి.ఎస్.కాలేజిలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

- ఉదయ్ కుమార్ జిల్లా కలెక్టర్



నవ తెలంగాణ మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లు జిల్లాలోని పలు సెంటర్లను స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ....జిల్లాలోని గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామని పరీక్ష కేంద్రాల వద్ద ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి , రూట్‌లలో ఎస్ఐ స్థాయి అధికారిని నియమించమని అన్నారు.జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 18 కేంద్రాల్లో 5221 మంది అభ్యర్థులకు గాను 4184 మంది అభ్యర్థులు హాజరయ్యారు.నేటి పరీక్షకు 1037 మంది గైర్ హాజరయ్యారని, తెలిపారు. 2657 మంది పురుష అభ్యర్థులు, 1527 మంది మహిళల అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.621 మంది పురుష అభ్యర్థులు, 416 మంది మహిళా అభ్యర్థులు నేటి గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షకు గైరహాజరయ్యారు. అయితే ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైన ఈ పరీక్షకు గాను అభ్యర్థులు అధికారుల సూచనల మేరకు 9.00 గంటలకే పరీక్ష కేంద్రంలోకి హాజరయ్యారు. ముఖ్యంగా బయోమెట్రిక్ హాజరు నిబంధన అమల్లో ఉండడంతో అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకున్నారు.దీంతో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నాగర్ కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పాలెం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని కేంద్రాల ను పరిశీలించారు.విద్యార్థుల హాజరు, ఓఎంఆర్ షీట్ల పంపిణీ, తదితర సౌకర్యాలను పరిశీలించారు. నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని బేసిక్ ప్రాక్టిసింగ్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం ముగింపుతోపాటు విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.సాయిలు మాట్లాడుతూ మే 1 నుంచి వేసవి తైక్వాండో శిక్షణ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. మాధవదీప్, సాత్విక, దీక్ష రెడ్ బెల్టు, విగ్నేష్, శివకుమార్ గ్రీన్ బెల్టు, గార్విక, పోలసి, ప్రియ ఎల్లో-1 బెల్టు, శ్రీవాస్తవ్, బ్రిగేష్, మాధవ్, యహ్యాఅలీ, అరాధ్య, ఆమీనా, షాలిని, స్వితికా, మౌనిక, విహాన్ ఎల్లో బెల్టులు పొందినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. బెల్టులు సాధించిన విద్యార్థులను సాయిలు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు అభినందించారు. జిల్లా తైక్వాండో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ లు శంకర్ నాయక్, రాజేష్, రఫియోద్దీన్, ప్రణవసాయి పాల్గొన్నారు.

మురికి వాడల్లో మున్సిపల్ చైర్మన్ పర్యటన



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మురికి వాడల్లో మున్సిపల్ చైర్మన్ ఆదివారం పర్యటించారు.6వవార్డు,వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం,21వ వార్డు ఐఎస్ గార్డెన్, 35వ వార్డు నూర్ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పర్యటించారు. వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా మురికి కాలువలు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి వరద ఎక్కువగా వస్తే నిలువ లేకుండా దిగువకు వెళ్లే విధంగా ఎప్పటికప్పుడు సిబ్బంది పనిచేయాలని తెలిపారు. కాలనీలోని రోడ్డు, డ్రైనేజీ మరియు కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉన్న పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎటువంటి సమస్యలు ఉన్న శరవేగంగా పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ మొగ్గా నర్సింహులు, వెంకటస్వామి కాలనీ వసూలు పెద్దయెత్తున పాల్గొన్నారు.

వాగ్దేవి విద్యార్థుల జయకేతనం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో వాగ్దేవి విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల డైరెక్టర్ విజేత వెంకట్‌రెడ్డి తెలిపారు. ఐఐటీలో బీటెక్ సీట్ల భర్తీకి గత నెల 26వ తేదీన నిర్వహించిన జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి ఐఐటీ అకాడమీ కి చెందిన విద్యార్థులు వివిధ కేటగిరీలలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని తెలిపారు. వీరిలో అన్విత ఆల్ ఇండియా 723 ర్యాంక్, సాయి భరత్ ఆల్ ఇండియా 1140 ర్యాంక, శివ ఆల్ ఇండియా 2686 ర్యాంక్, సాధించారని కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి, అకాడమీ ఇంచార్జ్ పావని రెడ్డి తెలిపారు. సాధారణ విద్యార్థులు సైతం జాతీయ స్థాయిలో రాణించడం చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



లక్ష లక్ష్యం కోసం ఆర్టీసీ కార్మికులపై

పనిభారం

- లక్ష లక్ష్యం పెట్టి వేధిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం
- పెరిగిన వేతనాలను కార్మికులే తీసుకరావాలి
- 2017 జరగాల్సిన వేతన సవరణ
- జూన్ ఒకటి నుంచి పెరగనున్న వేతనాలు
- 100 డిపోలకు డిపోకు లక్ష అదనంగా తెస్తే... నెలకు 30 కోట్లు
- పనిగంటలు పెంచి కార్మికులపై పెంచుతున్న భారం
- ఆర్టీసీని ప్రభుత్వమే ఆదుకోవాలి :ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వీరాంజనేయులు,

వేతన సవరణ ద్వారా జూన్ నుంచి ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెరగనున్నాయి. పెరిగిన వేతనాలకు సరిపడే నిధులను రవాణా ద్వారా కార్మికులే సమకూర్చుకోవాలి.ప్రతి డిపో నుంచి ప్రతిరోజు రూ.లక్ష అదనంగా వసూలు చేయడం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 100 డిపోల నుంచి ప్రతిరోజు కోటి రూపాయలు వచ్చేలా కార్మికులు పనిచేయాలి. ఇందుకోసం ప్రతి ట్రిప్పుకు ఆరుగురు ప్రయాణికులను అదనంగా ఎక్కించుకోవడం ద్వారా ఆదాయాన్ని తీసుకరావాలని ఆర్టీసీ యాజమాన్యం హుకుం జారీ చేస్తోంది. కండిషన్ లేని బస్సులు, సౌకర్యాల లేమి, పనిఒత్తిడి భారంతో విధులు ఎలా నిర్వహించాలని కార్మికులు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులకు 2017లో ఇవ్వాల్సిన వేతన సవరణ ఈ ఏడాది జూన్ నుంచి వేతనాలు పెంచడాన్ని కార్మికులు హర్షం వ్యక్తం చేయాలో లేక రూ. లక్ష భారం పెంచి లక్ష్యాన్ని నిర్దేశించడంతో బాద పడాలో తెలియని స్థితి కార్మికుల్లో నెలకొన్నది. ఆర్టీసీ కార్మికులకు వేతనాలు పెరగడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల రూ.34 కోట్లు ఖర్చు అవుతోందని లెక్కలు చెబుతున్నారు.రాష్ట్రంలో 10 రీజియన్‌ల పరిధిలో 100 డిపోలు ఉన్నాయి. కండక్టర్లు డ్రైవర్లు కలిపి 35 వేల మంది ఉన్నారు. మరో ఐదు వేల మంది ఇతర సిబ్బంది ఉన్నారు. మొత్తం 100 డిపోలలో 9000 బస్సులు ఉన్నాయి. రోజుకు ప్రతి డిపో నుండి లక్ష రూపాయలను అదనంగా సమకూరుస్తే... నెలకు 30 కోట్ల ఆదాయం వస్తోంది. ఈ డబ్బులతో వేతన సవరణ వల్ల పెరిగిన జీతాలను ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. కనీస వసతులను కల్పించకుండా లక్ష తీసుకురావాలని లక్ష్యంగా పెట్టడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఒక బస్సు నాలుగు ట్రిప్పులు చేస్తే.. ఒక్కో ట్రిప్పుకు ఆరుగురు మగ ప్రయాణికులను తీసుకెళ్లాలని ఆర్టీసీ ఎండి మొదలుకొని డిఎం వరకు చెబుతున్నారు. ఇలా చేస్తే... ప్రతి రోజు లక్ష తీసుకరావడం కష్టమేమి కాదని చెబుతున్నారు.ఆర్టీసీ బస్సులో 54 సీట్లు మాత్రమే ఉంటాయి. అయితే మహాలక్ష్మి పేరుతో తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణం వల్ల ప్రతి బస్సులో 45 మంది మహిళలే ఉంటున్నారు. మహబూబ్‌నగర్ జడ్చర్ల మధ్య నాల్గు ట్రిప్పులు చేస్తే... ఒక రోజు కేవలం 216 రూపాయలే వచ్చాయని కండక్టరు చెప్పడం విస్మయం కల్గిస్తోంది. అదనపు డబ్బులు తేలేదని డ్రైవర్లు, కండక్టర్లపై యాజమాన్యం ఒత్తడి పెంచుతున్నారు. ట్రిప్పులో నగదు ఎంత వచ్చిందని అడుగుతూ... తక్కువ వస్తే... చివాట్లు పెడుతున్నారు. నాగర్‌కర్నూల్ డిపో పరిధిలో ప్రతి రోజు రూ. 27 లక్షలకు పైగా కలెక్షన్ వస్తోంది. అందులో రూ.8 లక్షలు మాత్రమే నెట్ అమౌంట్ వస్తోంది. మిగితా డబ్బులు మహాలక్ష్మిలో భాగాంగా జీరో టికెట్ జారీ చేస్తున్నారు.అచ్చంపేట పరిధిలో ప్రతి రోజు రూ.20 లక్షలు ఆదాయం వస్తే.. అందులో ఐదు లక్షలు మాత్రమే డిపోకు వస్తోంది. మిగితాది జీరో టికెట్ల కింద జమ అవుతోంది. ఇదే లెక్కన తెలంగాణ వ్యాప్తంగా 30 కోట్ల ఆదాయం వస్తుంటే అందులో 20 కోట్లు మహాలక్ష్మికి జమ కాగా మిగితా 10 కోట్లు మాత్రమే ఆదాయ రూపంలో డిపోకు చేరుతోంది. ఆదాయం ఇంకా పెంచడానికి లక్ష తీసుకరావాలనే నేపంతో కార్మికులకు సెలువులు సైతం ఇవ్వడం లేదని పలువురు తెలిపారు. అంతేకాదు మాన్యువల్ లీవ్‌లు ఇవ్వడం లేదు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెబుతున్నారు. సెలవు అడిగితే... రెండు రోజుల తర్వాత రిజెక్టు చేస్తారు. ఎవరైనా సెలవులు తీసుకుంటే... మరుసటి రోజు డ్యూటీ ఇవ్వకుండా వారాల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకంటున్నారు. సెలవు ఉన్న రోజు సైతం డ్యూటీలు చేయాలని ఒత్తడి చేస్తున్నారు. అత్యవసర సమయంలో సెలవు అడిగితే... డబల్ డ్యూటీ చేయమంటున్నారు. కార్మికుల హక్కులను సైతం కాలరాస్తున్నారు. సిఆఫ్‌లు సైతం ఇవ్వడం లేదు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంటు సైతం ఇటీవల తీసేశారు. ఇఎల్‌లు 300ల వరకే జమ చేస్తున్నారు. అతర్వాత వస్తే...రాకార్డు చేయరు. రిటైర్ అయితేనే ఈ డబ్బులు వస్తాయి. ఇఎల్‌లు ఉన్నా.వాటిని రికార్డు చేయకపోవడం వల్ల రిటైర్ అయితే డబ్బులు ఇవ్వరు. ఇవన్నీ కలిపి ఒక్కో కార్మికునికి లక్షన్నరకు పైగా నష్టపోతుంటే లక్ష కోసం ఎందుకు పనిచేయాలని కార్మికులు ప్రశ్నించారు. డబల్ డ్యూటీలు చేస్తే... డ్రైవర్లకు అదనం జీతం ఇచ్చి కండక్టర్లకు ఇవ్వడం లేదు. అనేక మంది కండక్టర్లు, డ్రైవర్లకు డిపో స్పేర్ చూయించి వేతనంలో కోతలు పెడుతున్నారు. ఆర్టీసి యాజమాన్యం వారి విలాసవంతమైన జీవితం కోసం లక్షలు ఖర్చు చేస్తూ...కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాదకం మని కార్మికులు అన్నారు.





కార్మికులు శక్తికి మించి పనిచేస్తున్నారు



ఆర్టీసీని ప్రభుత్వమే ఆదుకోవాలి. ఆర్టీసీ కార్మికులు తమ శక్తికి మించి పనిచేస్తున్నారు. ప్రభుత్వమే సంస్థను కాపాడాలి.కార్మికులకు ఇచ్చే బాండ్లడబ్బులు విడుదల చేయాలి. అలవెన్సులు అమలు చేయాలి. శాస్త్రీయంగా రూట్ సర్వే చేసి షెడ్యూల్ టైమింగ్‌ను నిర్ణయించాలి. కార్మికులను వేధించడం సరికాదు. కార్మిక హక్కులను కాలరసే యత్నాన్ని మానుకోవాలి.

వీరాంజనేయులు,
ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

కార్మికులపై ఒత్తడి పెరుగుతుందన్నది నిజమే

లక్ష లక్ష్యం అనేది సంస్థను లాభాలలోకి తీసుకొచ్చే ఒక ప్రయోగం. అయితే కార్మికులకు పెంచిన వేతనాలతో సంబంధం లేదు. మనం ఒక టార్గెట్ పెట్టుకుంటే దాన్ని అమలుకు ప్రయత్నిస్తాం. అందుకే లక్ష లక్ష్యంగా కృషి చేయాలని చెబుతున్నాం.ఈ ప్రయోగం వల్ల అటు కార్మికులు ఇటు సంస్థకు లాబసాటిగా ఉంటుందని యాజమాన్యం నిర్ణయించింది.

దేవరాజు, డిఎం, నాగర్‌కర్నూల్ డిపో

జేఈఈ ఫలితాలలో రిషి జాతీయ స్థాయి ర్యాంకులు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని రిషి ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు సాధించి విజయదుందుభి మోహించారని అకాడమిక్ డైరెక్టర్ చంద్రకళ వెంకట్ తెలిపారు. యువరాజ్ నాయక్ జాతీయస్థాయిలో 805 ర్యాంకు,జోయల్ కుమార్ ఎస్సీ విభాగంలో 1251 వ జాతీయస్థాయి ట్యాంక్, కౌశిక్ యాదవ్ ఓబిసి విభాగంలో 4451 జాతీయస్థాయి ర్యాంకు, వంశి చంద్ర బీసిబి కేటగిరిలో 8204 ర్యాంక్, సాయి ప్రత్యూష ఎస్సీ విభాగంలో జాతీయస్థాయి ర్యాంకు, సాకేత్ సింగ్ ఓబీసీ జనరల్ కేటగిరిలో జాతీయస్థాయి ర్యాంకు సాధించినట్లు వారు వెల్లడించారు.



SAI PRATHIKSHA
HT: 246156093
AIR : 7950



KOUSHIK YADAV
HT: 246182010
AIR : 4461



VAMSHI CHANDRA K
HT: 246119197
AIR : 8204



JOYAL KUMAR J
HT: 246156093
AIR : 1251



YUVARAJ NAIK K
HT:246181034
AIR : 805

చెరువు మట్టి చేనుకు

భూసారం పెరుగుదలకు మేలు

- చెరువుల్లో కూడికతీత నీటి నిలువ సామర్థ్యం..
- ప్రభుత్వమే భరించాలి : మండల రైతులు
- పొలాలలో వేయడం ద్వారా నేల సారవంతం

ఈ పనుల వల్ల కూలీలకు పని దొరుకుతుంది. చెరువుల్లో కూడికతీత వలన నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది. గతంలో గ్రామాలలో చెరువులు ఎండిపోకుండా నీటి నిల్వ ఉండేది. ఈ సంవత్సరం చెరువుల్లో పూర్తిగా నీరు ఎండి పోవడంతో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయడానికి కూలీలకు పనులు కల్పించేందుకు అధికారులు కల్పించారు.

నవ తెలంగాణ - వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి, రంగవరం, కల్వరాల, సంగినేనిపల్లి, బొల్లారం పలు గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు చెరువు పూడిక తీత పనులను చేపట్టారు. ఈ పనుల వల్ల కూలీలకు పని దొరుకుతుంది. చెరువుల్లో కూడికతీత వలన నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది. గతంలో గ్రామాలలో చెరువులు ఎండిపోకుండా నీటి నిల్వ ఉండేది. ఈ సంవత్సరం చెరువుల్లో పూర్తిగా నీరు ఎండి పోవడంతో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయడానికి కూలీలకు పనులు కల్పించేందుకు అధికారులు కల్పించారు. చెరువు మట్టి చేనుకు భూసారం పెరుగుదలకు చేస్తుంది. గతంలో ఎండాకాలంలో మీరు ఎండిపోయినప్పుడు చెరువుల్లో నుంచి మట్టిని తీసి మట్టిని వ్యవసాయ పొలంలో వేసుకుని వారు. ఇప్పుడు ఈ పద్ధతిని





చాలా తక్కువ రైతులు పాటిస్తున్నారు. రైతులు తమ చేనులో మట్టిని వేసుకుంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వర్షాలు పడినప్పుడు అనేక పోషక విలువలు కలిగిన సారవంతమైన మట్టి చెరువులోకి వచ్చి చేరుతుంది. చెరువు మట్టిని చేనులో వేసుకుంటే అనేక ప్రయోజనాలు ఉన్నాయి. రైతులు పండించే పంటలు అధిక దిగుబడులు వస్తాయి. చెరువు మట్టిని చేనులో వేయడం ద్వారా ఆమ్ల క్షార గుణాలతో తటస్థంగా మార్చుకోవచ్చు. నేలలోని గడత తగ్గుతుంది. మట్టితో పాటు సేంద్రియ ఎరువు కలిపి వేసుకుంటే ఎరువుల వాడకాన్ని కూడా తగ్గించుకోవచ్చు. మొక్కలు ఆరోగ్యంగా ఏపుగా పెరుగుతాయి. కలువు వర్షా బావ పరిస్థితిల ను కూడా ఎదుర్కొనే శక్తి నేలకు ఉంటుంది. దిగుబడి పెరిగి రైతులకు ఆదాయం వస్తుంది. నేల సారవంతంగా మారుతుంది. వేసవిలో చెరువుల్లో పూడిక తీయడం ద్వారా నీటి నిలువ పెరుగుతుంది. ఎక్కువ నీరు నిలిచే అవకాశం ఉంటుంది. పొలాలలో వేయడం ద్వారా నేల సారవంతం అవుతుంది. చెరువు మట్టిలో ఎక్కువగా ఉండి పోషకాల వల్ల నత్రజని ఎక్కువగా అందుతుంది.అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. చెరువు పక్కల ఉన్న రైతుల భూముల పొలాలకు మట్టిని కొట్టుకోవడానికి తక్కువ ఖర్చు అవుతుంది. వారు మట్టిని కొట్టుకోవడం జరుగుతుంది. కానీ పొలాలు దూరముగా ఉన్న రైతులు మట్టిని కొట్టుకోవడానికి ఖర్చు ఎక్కువ అవుతుందని ఆసక్తి చూపడం లేదు. గతంలో ఉపాధి పథకంలో చెరువు మట్టిని రైతుల పొలాలకు ట్రాక్టర్ల ద్వారా తరలించుకుంటే ప్రభుత్వమే ట్రాన్స్‌పోర్టు ఖర్చు భరించేది. కానీ ప్రస్తుతం ట్రాన్స్పోర్ట్ ఖర్చు రైతులకు భారంగా మారుతుంద నీ ప్రభుత్వమే భరించాలని మండల రైతులు కోరుతున్నారు.

నేల సారవంతంగా మారుతుంది

రైతులు వేసవికాలంలో చెరువు పూడిక మట్టిని తమ పంట పొలంలో వేసుకోవడం ద్వారా వ్యవసాయ పొలం చేను భూసారం పెరుగుతుంది. పంటల మొక్కలు ఏపుగా పెరిగి పంట దిగుబడి వస్తుంది .రైతులకు చెరువు మట్టి ఎంతో మేలు చేస్తుంది.

డాకేశ్వర్ గౌడ్
మండల వ్యవసాయ అధికారి

చెరువుల పూడికతో నీటి నిల్వ పెరుగుతుంది

చెరువుల్లో పూడికతీతతో నీటి నిలువ పెరుగుతుంది. చెరువు మట్టిని చేనులో వేసుకోవడం ద్వారా మంచి లాభాలు ఉంటాయి.

ఎత్తం వెంకటయ్య రైతు వీపనగండ్ల

జోరుగా వ్యవసాయ పనులు

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గత రెండు రోజుల క్రితం వర్షం రావడంతో ఇక్కడి ప్రదేశంలో పంట పొలాలకు పదును రావడంతో,మృగశిరకార్తి రావడంతో రైతులు పొలాలను చదును చేయడం, దుక్కి దుండడం, పత్తి,కందులు విత్తనాలు వేయడం ప్రారంభించారు. మండలంలో దాదాపు 500 ఎకరాల వరకు పత్తి, కందులు పంట పొలాలు వేసు కోవడానికి అను కూలంగా ఉన్నది .ప్రధానం గా గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు బిజీబిజీగా గడుపుతున్నారు. సొంత ట్రాక్టర్ ఉన్నవారు ట్రాక్టర్‌తో ,ఎద్దులు ఉన్నవారు వాటితో విత్తనాలు వేస్తున్నారు.

గంధోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి రూరల్



పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో హజరత్ సయ్యద్ సెక్యూరుల్ గంధోత్సవంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి హాజరై తెలంగాణలో బాగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలను ఎస్పీ రక్షితకే మూర్తి తనిఖీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాలో ఆదివారం గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు రీజినల్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 17 పరీక్ష కేంద్రాలను నిర్వహించినట్లు తెలిపారు. వనపర్తి లో 15 కేంద్రాలు , కొత్తకోటలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 4,843 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4,700 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 830 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. ఆంజనేయులు.

నవతెలంగాణ - పాన్‌గల్

ఈనెల 10,11తేదీలలో పాన్‌గల్ మండలంలోని తెల్లరాళ్ళపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ వనపర్తి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు . జిల్లా స్థాయి శిక్షణా తరగతులకు జిల్లా నలుమూలల నుంచి యువతీ, యువకులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎస్టీ కార్పొరేషన్ రుణాలు చెల్లించండి

- గుడుంబా తయారీ చేసేవారికి ఉపాధి కల్పించండి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్



నవ తెలంగాణ - పానగల్

గిరిజనుల పెండింగ్ ఉన్న రుణాలను వెంటనే విడుదల చేయాలని, గుడుంబా తయారుచేసి వారికి ఉపాధి చూయించాలని గిరిజన సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గిరిజన జనాభా ఉన్న దగ్గర ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యా నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గిరిజన సంఘం కార్యకర్తల సమావేశం తెల్ల రాళ్లపల్లి తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2020 నుంచి 2023 వరకు గిరిజన కార్పొరేషన్ రుణాలు వనపర్తి జిల్లాలో పెండింగ్లో ఉన్నాయని, 371 కార్పొరేషన్ ద్వారా యూనిట్ మంజూరు చేశారన్నారు. వివిధ శాఖ బ్యాంక్ ద్వారా అనుమతితో సబ్సిడీ కోసం బ్యాంకు అధికారులు జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. గతం మూడు సంవత్సరాల నుంచి కార్పొరేషన్ రుణాలు జిల్లా యంత్రాంగం పెండింగ్లో ఉందని వారు గుర్తు చేశారు . ఎంపికైన వారు కార్పొరేషన్ అధికారులను అడిగినప్పుడు ఇప్పుడు అప్పుడు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మంజూరైన గిరిజన రుణాలను ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం సరైందికాదని అన్నారు. మిగతా ఎస్సీ, బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం జరిగింది. కేవలం ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయలేదన్నారు. గత ప్రభుత్వం జిల్లాలో గుడుంబా తయారు చేసేవారు 3600 మంది ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేవలం కేవలం 200 మంది మాత్రమే రుణాలు చెల్లించారని, మిగతా వారికి రుణాలు ఇవ్వలేదన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న రుణాలను గిరిజనులకు వేయకపోతే కలెక్టర్ కార్యాలయ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్, నాను నాయక్ , బాబు నాయక్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో .. 9 మేకలు మృతి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన బర్ల బుచ్చమ్మ భర్త గంధం బర్లజాన్, వీరి జీవనాధారం గేదెలు, మేకల పెంపకం. ఎన్నో సంవత్సరాలుగా వాటి పనే ఆధారపడి వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వీధి కుక్కలు షెడ్లోకి ప్రవేశించి 9 మేకలపై దాడి చేసి చంపేశాయి. చనిపోయిన మేకలను చూసిన యజమానురాలు రోధిస్తూ తమ కుటుంబానికి ఎలాంటి ఆధారం లేదని, దీనిపై ఆధారపడి జీవిస్తున్న తమకు ఈ పరిస్థితి ఏందని రోధిస్తోంది. ప్రభుత్వం తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని, లేనిచో ఆత్మహత్యే శరణ్యం అని కుటుంబ సభ్యులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వీధికుక్కల నుంచి చిన్నారులకు, గొర్ల పెంపకం దారులకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయని, వీటిని అరికట్టడంలో ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోమారు ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



పూర్తికాని నిర్మాణాలు, మరమ్మతులు

- ప్రారంభానికి రెండు రోజులే గడువు
- ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలో మొత్తం 19 ప్రాథమిక పాఠశాలలో వాటిలో 1 ఉర్దూ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలు 9 వాటిలో ఉర్దూ 1, ఉన్నత పాఠశాలలు కేజీబీవీలు 31 పాఠశాలలు మండల పరిషత్ ఆధ్వర్యంలో ఉన్నాయి. ఇటీవల కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరిచేందుకు చర్యల్లో భాగంగా పాఠశాలలోని పిల్లల తల్లిదండ్రుల నుంచి అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి, వాటిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా గత వేసవిలో వివిధ అదనపు గదులు, మరమ్మతులు, నిర్మాణా లకు ప్రతిపాదనలు పంపగా అమ్మ ఆదర్శ కమిటీ లకు మరమ్మతులు నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. అయితే వీటిని నిర్మాణాలు పాఠశాలలో ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని సూచించిన మండలంలో చాలా వరకు పాఠశాలల్లోని నిర్మాణాలు పూర్తి కాలేదు. పాఠశాలల ప్రారంభానికి కేవలం రెండు రోజులే కావడం ఉండటం తో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గదిలో నిర్మాణం పూర్తయిన, ఫినిషింగ్ చేయవలసి ఉన్నది, అదేవిధంగా ఎస్సీ కాలనీలోని



హరిజనవాడ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కొరకు గతంలో బేస్మెంట్, పిల్లర్లు వేయడం జరిగింది. మిగతా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ చిన్న రెండు గదులు మాత్రమే ఉన్నాయి. నూతన గదులు పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా ఉర్దూ మీడియంలో మూత్రశాల గదులు నిర్మాణం కొనసాగు తున్నాయి. జూరాల గ్రామంలో వంటగది నిర్మాణం పూర్తి కాలేదు. సగంలోనే ఉన్నది. అదే విధంగా మూత్రశాలలు పూర్తి కాలేదు. అదేవిధంగా గుంటిపల్లి గ్రామంలో వంటగది నిర్మాణంలోనే ఉన్నది ఇంకా పూర్తికాలేదు. ఇలా మండలంలో అనేక గ్రామాలలో చిన్న చిన్న మరమ్మతులు పూర్తయినయి, గాని అదనపు గదులు, వంటశాలలు, మూత్రశాలలు పూర్తికాలేదు. ప్రభుత్వం సూచించిన పనిలో కొంత వెనుకబడినట్లు కనిపిస్తుంది. పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.



రావుల బాలమ్మకు ఘన నివాళి

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని వల్లభాపురం గ్రామానికి చెందిన మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి మాతృమూర్తి రావుల బాలమ్మ దశదినకర్మ వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతకుముందు రావుల బాలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వల్లభాపురం గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, పానగల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ బాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు , రామ్ రెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, వెంకట రాజయ్య చక్ర వెంకటేష్, కల్వరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి జూపల్లి

బోరును బాగుచేయించండి సారూ..



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇందిరా కాలనీ ఐదో వార్డు లో ఉన్నటువంటి బోరు చెడిపోయింది. దీంతో నీటి సమస్య తీవ్రంగా ఎదుర్కొంటున్నట్లు ఆ కాలనీవాసులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే బోరుకు మరమ్మతులు చేయించి నీటి ఎద్దడిని తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఆదివాసీల ఆశాజ్యోతి బిర్సాముండా వర్ధంతి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఆదివారం గిరిజన తొలి పోరాట యోధుడు బిర్సాముండా 124వ వర్ధంతి టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ బీహార్ , జార్ఖండ్ రాష్ట్రాల ఆదివాసి ముండా రాజ్యసభ కోసం సాయుధ పోరాట చేశాడని, బ్రిటిష్ పాలకులను తరిమి వేయడానికి బీహార్ గిరిజన ప్రాంతాలలో కొండలలో విప్లవోద్యమ తీసుకొచ్చాడని అన్నారు. భూమికోసం.. భుక్తి కోసం ఆదివాసుల హక్కుల కోసం స్వయంపాలన కావాలనే నినాదంతో బ్రిటిష్ పాలనను అంతం చేయడమే లక్ష్యంగా ఉద్యమించాలని , శాస్త్రం పై పట్టు సాధించిన ఈయన మిషనరీల మోసం మతమార్పిడిలకు వ్యతిరేకంగా ఉద్యమించాడనీ అన్నారు. ఆదివాసులు సాగు చేసే భూములపై శిస్తు కట్టమని వేధించిన బ్రిటిష్ పాలకుల పై తిరుగుబాటు జెండా ఎగరవేశారని అన్నారు. ఆయన్ని అరెస్టు చేసి జైలులో నిర్బంధించారని విష ప్రయోగం చేసి ఆయనను బలితీసుకున్నారని అన్నారు. ఈయన స్ఫూర్తితో ప్రతి వ్యక్తి తమ హక్కుల సాధన కోసం పాలక ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు , గిరి రాజాచారి , బాలమియా , బండారి శ్రీనివాస్ , గంధం లక్ష్మయ్య, కుశకుమార్ , ఆంజనేయులు, రవి , మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్

పాదయాత్ర సాధువులను ఢీకొన్న డీసీఎం ..

- ముగ్గురు మృతి



నవతెలంగాణ - పెబ్బేరు

జైన మత ప్రచారం చేస్తూ పాదయాత్రగా వెళ్తున్న సాధువులపైకి అకస్మాత్తుగా దూసుకొచ్చిన డీసీఎం కారణంగా ఇద్దరు సాధువులు మృతి చెందగా.. మరో సాధువు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా,పెబ్బేరు మండలం, రంగాపురం నేషనల్ హైవేపై చోటుచేసుకుంది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుజరాత్ రాష్ట్రానికి చెందిన 5 గురు సాధువులు విస్ ప్ర సూరజ్, మహారాజ్, (గురువు), పునీత్ మహారాజ్(50), ప్రియాంకర్, మహారాజ్, వీరికి తోడుగా భగవాన్ భాయ్(36), హేమల్ ప్రవీణ్ షా(52)లు జైనమత ప్రచారం చేస్తూ శనివారం రాత్రి రంగాపూర్ వద్ద నిద్రించి ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు బయలుదేరి కర్నూలు వైపు వెళ్తుండగా రంగాపూర్ హైవైపే కర్నూలు వైపు వెళ్తున్న ఓ డీసీఎం అకస్మాత్తుగా సాధువులపైకి దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో భగవాన్ భాయ్, హేమల్, ప్రవీణ్‌షాలు స్పాట్ లోనే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మరో ముగ్గురిని జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పునీత్ మహారజ్ మృతి చెందారు. మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలం పోలీసులు ట్రాఫిక్‌ను సరి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు అతివేగంగా, అతి జాగ్రత్తగా వాహనాన్ని నడిపి ప్రమాదానికి కారకులైన డీసీఎం డ్రైవర్ నరేష్, క్లీనర్ హరీష్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పలు కార్యక్రమాల్లో .. ఎమ్మెల్యే





నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండలంలో ఆదివారం పాలు కార్యక్రమాల్లో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలోని వల్లపురెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన జరిగిన శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి కుమార్తె పుట్టు చీర కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వాదించారు. సూగూరు గ్రామంలోని ఉర్సులో పాల్గొన్నారు. గత మూడు రోజుల క్రితం పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి గుండెపోటు రావడంతో కర్నూల్‌ల చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి విజయ వర్ధన్ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,.మండల నాయకులు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్ అశ్విని సత్య నారాయణ, పెద్ద మందడి ఎంపీపీ రఘు,మండలం నాయకులు దయాకర్ రెడ్డి, జై పాల్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి, రాంచంద్ర రెడ్డి, శ్రీరంగాపూర్ నాయకులు శ్రీహరి, యాపర్ల రాంరెడ్డి, ఎల్లారెడ్డి, సునీల్ కుమార్, వినయ్, తాడి కొండా కృష్ణ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి కుమార్తె పుట్టు చీర కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి నియోజకవర్గం లోని శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామానికి చెందిన వీరం రాజశేఖర్ రెడ్డి కూతుర్ల పుట్టు చీర కార్యక్రమానికి ఆయన హాజరై ఆ చిరునారులను ఆశీర్వదించారు అనంతరం వెల్టూరు గ్రామానికి చెందిన జి.ఎల్ శ్రీనివాస్ రెడ్డి కుమారుల పుట్టు పంచె కార్యక్రమానికి హాజరై ఆ చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంబడి పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోడి శ్రీనివాసరెడ్డి , రాఘవేంద్ర శెట్టి , వెంకట్రామిరెడ్డి , వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి లక్కాకుల సతీష్ కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ విష్ణు రెడ్డి జైపాల్ రెడ్డి పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ వెల్టూరు శ్రీనివాస్ రెడ్డి మంగంపల్లి రాఘవేంద్ర చారి రాంరెడ్డి శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఎస్ఐపీసీఆర్ వెంకటేశ్వర్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయనకు వనపర్తి శాసనసభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు . అనంతరం ఆయన కుటుంబసభ్యులతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంబడి తోడు శ్రీనివాసరెడ్డి లక్కాకుల సతీష్ రామ్ రెడ్డి పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్ రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శారీఫంక్షన్ లో పాల్గొన్న రావుల



వనపర్తి రూరల్ :పెద్ద మందడి మండలం సీనియర్ నాయకులు ప్రతాప రెడ్డి మనవరాలు దక్షిత రెడ్డి శారి ఫంక్షన్ హైదరాబాద్‌లో బిఎస్ రెడ్డి వై పి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ ఫంక్షనుకు మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. ఆయన వెంట కామేపల్లి మాజీ సర్పంచ్ పోతనపల్లి యాదయ్య సాగర్ ప్రతాపరెడ్డి బంధువులు పెద్దమందడి మండల సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



అమెరికా తెలుగు అసోసియేషన్ ఉత్సవాలలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-కందనూలు

అమెరికాలో జరిగిన పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం మహబూబ్‌నగర్ అమెరికా తెలుగు అసోసియేషన్ ఉత్సవాలలో పాల్గొన్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డిని నాగర్‌కర్నూల్ యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు హరీష్ గౌడ్ తమ్ముడు సాయితేజ గౌడ్ కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ వారితో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో కూలిపోయిన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు జూనియర్ కాలేజ్ కట్టిస్తామన్నారు. అలాగే కాలేజీకి నియోజకవర్గంలో గవర్నమెంట్ స్కూల్స్ కట్టిస్తామన్నారు. అలాగే గవర్నమెంట్ ఆస్పత్రి మెయింటెనెన్స్, ఆస్పత్రి డెవలప్మెంట్, 24గంటలు డాక్టర్లను, నర్సులను అందుబాటులో ఉండేటట్లు చేయిస్తామన్నారు. అలాగే ఎన్ఆర్ఐ ఫండ్స్ వస్తే అవి రాజకీయ నాయకుల చేతిలో కాకుండా ప్రజల వద్దకు నేరుగా చేరుస్తానన్నారు. కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్ పంటలపై నేడు అవగాహన

నవతెలంగాణ-వంగూరు



వంగూరు మండలానికి సంబంధించిన రైతులకు ఖరీఫ్ సీజన్ పంటలపై నేడు అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఏఓ తనుజ రాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఏ పంట వేయాలి. ఏ విధంగా అధిక దిగుబడి వస్తుందని దానిపై అవగాహన కల్పించడానికి జిల్లా వ్యవసాయ అధికారులు కూడా వస్తున్నారు. కావున మండలంలోని ప్రతి ఒక్క రైతు వంగూరు గేటు సమీపంలో ఉన్న వైవి.ఫంక్షన్ హాల్‌కు ఉదయం 10గంటలకు అందరూ హాజరై రైతుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని సూచించారు. రైతుల పలు సమస్యలపై అవగాహన కల్పిస్తున్నారు. కావున ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

ప్రేమికుల ఆత్మహత్య

- జినుకుంటలో విశాదం



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని జిన్నుకుంట గ్రామంలో ప్రేమికులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన మహేష్, భానుమతి ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. మహేష్(21) కాగా భానుమతి(19) అమ్మాయి మైనర్ కావడంతో మహేష్ కుటుంబ సభ్యులు మాకు ఇష్టంలేని పెళ్లి చేసుకున్నారని మాకు అవసరం లేదని వివాదం చేసి, పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయగా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఎస్సై బాల్‌రాజు తెలిపారు. శిక్ష అనంతరం తిరిగి వచ్చిన మహేష్ శనివారం రాత్రి మళ్లీ ఇద్దరూ కలుసుకొని తమ వ్యవసాయ పొలంలో ఒక చెట్టుకు ఉరేసుకుని ఇద్దరూ మృతి చెందినట్లు గ్రామస్తులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇది ఇలా ఉండగా ఆదివారం ఉదయం వెలుగు చూసిన ప్రేమికుల ఆత్మహత్య పట్ల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నది. ప్రేమించుకొని పెళ్లి చేసుకున్న వారు ఆరు నెలల్లోనే మృతి చెందడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొన్నది.

న్యాయం వైపు నిలబడే పత్రిక నవ తెలంగాణ

- కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి.



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని నేతాజీ చౌక్ ఆవరణలో నవతెలంగాణ ఊరుకొండ మండల విలేకరి గువ్వ వరప్రసాద్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి వరప్రసాద్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కేక్ కట్ చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఊరుకొండ మండలం ఏర్పాటైనప్పటి నుండి నవతెలంగాణ రిపోర్టర్‌గా వరప్రసాద్ మండలంలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అన్యాయాలు, భూకబ్జాలు, అక్రమార్కులను బయటపెట్టే ఎన్నో వినూత్నమైన కథనాలు తనదైన శైలిలో ఎవరికి భయపడకుండా.. దేనికి తలొగ్గకుండా.. మండల పరిధిలో వార్తలు రాస్తున్న గువ్వ వరప్రసాద్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. ప్రజల పక్షాన నిలబడి.. అందరిని సమన్వయ పరిస్థితి.. అక్రమార్కులు చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, భూకబ్జాలు, దౌర్జన్యాల గురించి తన కలం విలువ ఏందో అక్రమార్కులకు రుచి చూయించి.. న్యాయం ఎటువైపు ఉంటే అటువైపు వార్తలు రాస్తున్న ఘనత నవ తెలంగాణ పత్రికకు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ.. వహీదుద్దీన్, మనోహర్ రెడ్డి, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, టీజేఎస్ నాయకులు ఆలకుంట శంకర్, కాంగ్రెస్ నాయకులు ప్రసన్నకుమార్, శ్రీశైలం, విజేందర్, అబ్రహం, వివిధ సంఘాల నాయకులు నరసింహ, హరీష్, అశోక్, వెంకటయ్య, సాయి, లక్ష్మయ్య, కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

విజ్ఞాన సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కోడేరు

ఉపాధి హామీ చట్టం అమలు-సవాళ్ల అనే అంశంపై ఈ నెల 10న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో పథకం అమలు సవాళ్ల అనే అంశంపై ఈ సదస్సులో కూలీలు ఎదుర్కొనే పని సమస్యలను చర్చించి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పలు తీర్మానాలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పించాల్సిన కనీస వసతులను అధికారులు కల్పించకపోవడమే గాక ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్కతో పాటు సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలి వచ్చి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కంటతడి పెట్టుకున్న గ్రూప్-1 అభ్యర్థులు

- నిబంధనల ప్రకారమే అధికారులు పరీక్షా హాల్లోకి అనుమతి
- సుమారు 15మందికి పైగా అభ్యర్థులు వెనుదిరిగారు



నవతెలంగాణ-కందనూలు

గ్రూప్-1 అభ్యర్థులు కంటతడి పెట్టున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షకు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు పరీక్ష హాల్లోకి అనుమతించలేదు. దీంతో కొంతమంది అభ్యర్థులు కంటతడి పెట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 5,200 మంది అభ్యర్థులకు గాను 18 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రూప్-1 పరీక్ష ఉదయం 10.30గంటలకు ప్రారంభం అవుతున్నా ఉదయం 9గంటలకే పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సిందని అధికారులు పదేపదే చెప్పారు. అయినా కొంతమంది సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఆలస్యంగా చేరుకోవడంతో నిబంధనల ప్రకారమే అధికారులు పరీక్షా హాల్లోకి అనుమతించలేదు. దీంతో కొద్దిసేపు బ్రతిమిలాడుకొని కంటతడి పెట్టుకున్నారు. చేసేది లేక సుమారు 15 మందికి పైగా అభ్యర్థులు వెనుదిరిగారు.

బీటీ-3 పత్తి విత్తనాల అమ్మకాల జోరు..?

- సీజన్‌కు ముందే రైతులకు చేరివేత
- దళారుల చేతి వాటం కోట్లల్లో సంపాదన
- రాష్ట్రంలో ఎక్కడ పట్టుబడ్డ తిమ్మాజిపేట మండల మూలాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల పరిధిలోని చాలా గ్రామాల్లో పత్తి పంట సాగుకు అనుకూలమైన సారవంతమైన నల్ల రేగడి భూములు ఉన్నందున వానాకాలంలో దాదాపుగా 18 వేల ఎకరాల నుండి 22 వేల ఎకరాల్లో పత్తి విస్తీర్ణంలో రైతులు సాగు చేస్తున్నారు. ఇది ఆసరాగా చేసుకొని దళారులు ఈ నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాలను యథేచ్ఛగా సాగుకు విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి నుండి చుట్టు పక్కల జిల్లాలకు సరఫరా చేసి అమాయక రైతులను ఆసరాగా చేసుకుని కోట్లల్లో సంపాదిస్తున్నారు. తిమ్మాజిపేట, తాడూర్, జడ్చర్ల మండలాల్లో విత్తన షాపులు నిర్వహించే ప్రముఖ డీలర్లు పెద్ద పెద్ద రైతులు, దళారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో పోలీసుల తనిఖీలో భాగంగా బీటీ-3 నిషేధిత ప్రతి విత్తనాలు పట్టుకుంటే తిమ్మాజిపేట మండలంలో మూలాలు బయటపడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత సంవత్సరం నకిలీ విత్తనాలు నిషేధించడంలో భాగంగా వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ అనుబంధంలో రాష్ట్రంలో పెద్ద మొత్తంలో దాడులు





నిర్వహించగా పట్టుబడిన వారు తిమ్మాజిపేట మండలానికి సంబంధించిన మూలాలు బయటపడుతున్నాయి. గతంలో రాజేంద్రనగర్, షాద్‌నగర్, జడ్చర్లలో పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాల వెనక తిమ్మాజీపేట, తాడూరు మండలాలకు చెందిన వారు పట్టుబడి జైలుకు వెళ్లిన దాకలాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరము ప్రభుత్వం పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ పక్కాడ్బందీగా దాడులు, నిఘా పెట్టినప్పటికీ కూడా విత్తన డీలర్ల ముసుగులో చాలామంది నకిలీ పత్తి విత్తనాలు యథేచ్ఛగా అమ్మకాలు కొనసాగిస్తున్నా దీన్ని అరికట్టలేకపోతున్నారు. నిషేధిత పత్తి విత్తనాల వలన రైతులు మోసపోవడమే కాక బీటీ-3 పతి విత్తనాలు సాగు చేస్తే కలుపు మందు తప్పనిసరిగా (గ్లైపోసెట్) మందు వాడాల్సి ఉంటుంది. దీంతో పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బతింటుంది. ప్రభుత్వం నిషేధించిన గ్లైపోసెట్ కలుపు మందును వాడడం వల్ల దీని అవశేషాలు భూమిలో కరిగిపోకుండా అలాగే ఉండి ఇతర పంటలు సాగు చేసి తినడం వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నకిలీ విత్తనాలపై వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ పెద్ద మొత్తంలో దాడులు నిర్వహిస్తున్న కూడా దళారులు చాకచక్యంగా తప్పించుకుంటున్నారు. నిషేధిత బీటీ-3 పత్తి విత్తనాలు అలాగే గ్లైపోసెట్ కలుపు మందు విక్రయాలు కొనసాగించి కోట్లల్లో డబ్బును కుడకట్టుకుంటున్నారు. సీజన్‌కు రెండు మూడు నెలల ముందే నకిలీ విత్తనాలు అమ్మకాలు నిర్వహిస్తున్నారు.

ఈ నిషేధిత బీటీ- 3 అలాగే గ్లైపోసెట్ కలుపు మందుల విక్రయాల వెనుక తిమ్మాజీపేట, జడ్చర్ల మండల కేంద్రాల్లో చాలా ఏళ్ల నుంచి విత్తన షాపులు నిర్వహిస్తున్న ఇద్దరూ ప్రముఖ డీలర్లు పాత్ర ఉన్నట్లు రైతులు, ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో ఆదివారం జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు కలెక్టర్ ఉదయ్ కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు జిల్లాలోని పలు సెంటర్లను స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేశామని పరీక్ష కేంద్రాల వద్ద ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి, రూట్‌లలో ఎస్సై స్థాయి అధికారిని నియమించమన్నారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 18 కేంద్రాల్లో 5221మంది అభ్యర్థులకు గాను 4184మంది అభ్యర్థులు హాజరయ్యారు.



నేటి పరీక్షకు 1037మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. 2657మంది పురుష అభ్యర్థులు, 1527 మంది మహిళల అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 621 మంది పురుష అభ్యర్థులు, 416 మంది మహిళా అభ్యర్థులు నేటి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు గైరహాజరయ్యారు. అయితే ఉదయం 10గంటలకు ప్రారంభమైన ఈ పరీక్షకు గాను అభ్యర్థులు అధికారుల సూచనల మేరకు 9గంటలకే పరీక్ష కేంద్రంలోకి హాజరయ్యారు. ముఖ్యంగా బయోమెట్రిక్ హాజరు నిబంధన అమల్లో ఉండడంతో అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకున్నారు. దీంతో కలెక్టర్ నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, పాలెం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఓఎంఆర్ షీట్ల పంపిణీ, తదితర సౌకర్యా ను పరిశీలించారు నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్, తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లాలో గ్రూప్-1 పరీక్ష సందర్భంగా అన్ని పరీక్షా కేంద్రాల దగ్గర కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ఎస్పీ గైక్వాడ్ వైభవ రఘునాథ్ తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న జెడ్‌పీహెచ్ఎస్ హైస్కూల్లో కలెక్టర్‌తో పాటు పరీక్ష కేంద్రాన్ని ఎస్పీ, ఇతర పోలీస్ సిబ్బంది భద్రత ఏర్పాట్ల విషయమై సందర్శించారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో ఆదివారం అత్యంత ప్రగఢ్బందీగా నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమీనరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల సెంటర్‌లో 288 మంది అభ్యర్థులకు గాను 231 మంది హాజరు కాగా 57 మంది గైరాజరైనట్లు వారు తెలిపారు. గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల సెంటర్‌లో 312 మంది అభ్యర్థులకు గాను 252 మంది హాజరు కాగా 60 మంది గైరాజరైనట్లు తెలిపారు. మొత్తం 2 సెంటర్లలలో 600 మంది అభ్యర్థులకు 483 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 117 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు వారు తెలిపారు. పరీక్ష నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు పరీక్షా సెంటర్ల నిర్వాహకులు తెలిపారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ, పరీక్ష నిర్వహణ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సెంటర్ల, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పరీక్ష అడ్వైజర్లు, చీఫ్ సూపరిండెంట్‌లు, పోలీస్ అధికారులు సిబ్బంది, హెల్త్ సిబ్బంది, నిర్వాహకులు తిరుపతయ్య, వి.రాజ మహేందర్



రెడ్డి, ఎం.ప్రకాష్ రెడ్డి, ఎస్.సందీప్ కుమార్, ఇన్విజిలేటర్లు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కాలేజ్ పాలెంలో ఆదివారం గ్రూప్-1 పరీక్షలు జరుగుతున్న సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ అదే విధంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని విద్యార్థులు సజావుగా పరీక్షను రాసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.



బహుజనులు రాజ్యాధికారం కోసం ఐక్యం కావాలి

- ధిక్కార కవిత్వం పుస్తకావిష్కరణ
- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్



నవతెలంగాణ-కందనూలు

బహుజనులు ఐక్యంగా పోరాటం చేయాలని అప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భా రతి మీనీహాల్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో వనపట్ల సుబ్బయ్య, డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ సంపాదకత్వంలో వెలువడిన ధిక్కార కవితా సంకలనాన్ని జూలూరు గౌరిశంకర్, ఎమ్మెల్సీ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్నలు ఆవిష్కరించారు. ఈ సభకు చరిత్రకారులు, విమర్శకులు, సంపాదకులు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ చరిత్రలో ఇంత గొప్ప పుస్తకం తెచ్చినందుకు అభినందించారు. బహుజనుల చైతన్య పతాకాలుగ సంకలనంలో కవిత్వాలు ఉన్నాయన్నారు. దిక్కారా పుస్తకం సాక్షిగా కవులు ఎటువైపు ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో స్వతంత్రం వచ్చిన ఇప్పటివరకు ప్రధాన మంత్రులు మంత్రులు మారిన అత్యధిక భాగంగా ఉన్న అత్యధిక భాగంగా ఉన్న బీసీలను దామాషా ప్రకారం వారికి రాజ్యాధికారం రావడం లేదని ఆయన విమర్శించారు. బహుజనుల కోసం దిక్కర స్వరంతో ఉద్యమించాలని సంఘటితంగా సమైక్యమై ఒకే వేదికపైకి వచ్చి ఉద్యమించాలని సమయం ఆసన్నమైందని, మీరంతా కవితా వర్షంలో కురవాలని వెంటాడే కలాలకు పని చెప్పాలని ఐక్యంగా పోరాడితే విజయం సాధిస్తామని బీసీలకు న్యాయం చేద్దామని జూలూరు పిలుపునిచ్చారు. సమాజ చైతన్యం కోసం ప్రయత్నం చేసిన సంకలనం అభినందనీయసంపాదకత్వం వహించిన సంగిశెట్టి, వనపట్ల సుబ్బయ్యలను అభినందించారు. తెలంగాణ అమరవీరుల్లో బిసీలే ఎక్కువ, సకల జనుల సమ్మెలో పాల్గొన్నది బిసిలే.. మోదీతలొంచినా, చంద్రబాబును గద్దె ఎక్కించింది బీసీలే అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని తిప్పిగొట్టాలి. స్వాతంత్ర్యం వస్తే మా బహుజనులకు ఏమిస్తారని పూలే అడిగిన ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చి ప్రధాన మంత్రులు మారినా.. ఇప్పటివరకు బహుజనులకు న్యాయం జరగలేదన్నారు. దేశంలో సింహభాగం బీసీలున్నా దామాషా ప్రకారం వారికి రాజ్యాధికారం దక్కడం లేదన్నారు. ఎమ్మెల్సీ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న, పూలేపై తెలుగులో తొలి కవిత రాసిన ప్రసాదమూర్తి, కేంద్ర సాహిత్య అకాడమీ యువ ప్రాస్పర గ్రహీత కవి విమర్శకులు డా.సునూరి రవీందర్, కవి రచయిత్రి ఉషారాణి, వెల్దండి శ్రీదర్, కవి రచయిత మానవ హక్కుల కార్యకర్త ఉప్పల బాలరాజులు ప్రసంగించారు. కార్యక్రమంలో కందికొండ మోహన్, ఎదిరేపల్లి కాశన్న, కల్వకోలు మద్దిలేటి, మచ్చల దినకర్, వెంకట్, పవార్ ఖాజా, తగుళ్ల గోపాలు, గోరటి రమేష్, వద్దిరాజు, ప్రవీణ్, రాఘవేందర్, విజయ్ కాంత్, జయప్రకాష్, కాశీదాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడి బాట

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో ఉదయం 8గంటలకు బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతల ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 4వ రోజు ఇంటింటికి తిరిగి విద్యా ప్రాముఖ్యతను, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి చేపడుతున్న కార్యక్రమాలు ఇంగ్లీష్ మీడియంలో ఎఫ్ఎల్ఎం కార్యక్రమం ద్వారా టీఎల్ఎంతో కృత్యాధార విధానంలో అర్థవంతమైన బోధన, ప్రతి వారానికి, నెలకు స్లిప్ టెస్ట్ నిర్వహణ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, ప్రొజెక్టర్ ద్వారా డిజిటల్ తరగతులు, అబాకస్‌తో స్పీడ్ మాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్, గురుకుల, నవోదయ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ ఎడ్యుకేషన్, లైబ్రరీ పీరియడ్, ప్రభుత్వం అందిస్తున్న వసతులు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్‌లు, రెండు జతల యూనిఫాంలు, అల్పాహారంలో రాగిజావ, మధ్యాహ్న భోజనం, ప్రతి సంవత్సరం గురుకుల సీట్లు సాధించడాన్ని వివరిస్తూ పిల్లలను మన ప్రభుత్వ బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఇప్పటి వరకు 20మంది విద్యార్థులు పాఠశాలలో కొత్తగా చేరారని హెచ్ఎం లక్ష్మీ నారాయణ తెలిపారు. ఉపాధ్యాయులు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్‌లు పాల్గొన్నారు.



మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు ఈ ఆదివారం మృగశిర కార్తి కావడంతో అధిక సంఖ్యలో



భక్తులు వచ్చి మైసమ్మ దేవతలను దర్శించుకుని మొక్కు లు తీర్చుకున్నట్లు మైసమ్మ ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు తెలిపారు.

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతర ప్రతి ఆదివారం జరుగుతుంది. ఈ మైసమ్మ జాతరకు నాగర్‌కర్నూల్, గద్వాల, మహబూబ్‌నగర్, హైదరాబాద్, అచ్చంపేట నుంచే కాక కర్నూల్ ఆత్మ కూర్ నుంచి కూడా భక్తులు వచ్చి కోరిన కోరికలు తీర్చే మైసమ్మ దేవతను దర్శిం చుకుని మొక్కులు చెల్లించు కొంటారు.

ఈ ఆదివారం మైసమ్మ దేవత ఉండి ఆదాయం రూ.2లక్షల 75వేలు, 60వేల మంది భక్తులు మైసమ్మ దేవతను దర్శించుకున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
సోమవారం | జూన్ 10, 2024 | www.navatelangana.com

ప్రజలకు జీరో విద్యుత్ బిల్ ఇవ్వాలి

- మాజీ కౌన్సిలర్ కే.నారాయణమ్మ

నవతెలంగాణ - నారాయణపేట

3వ వార్డు ప్రజలకు జీరో విద్యుత్ బిల్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డికి మూడో వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవ వార్డులో ఈ నెల1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు విద్యుత్ లైన్ మెన్ లు జీరో బిల్లును కొట్టకుండా డబ్బుల బిల్లును కొట్టి ఇచ్చినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్‌ను అందరికీ అందించాలని ఎమ్మెల్యేను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారని పేర్కొన్నారు. అది కొందరికి మాత్రమే నారాయణపేటలో వర్తించిందని, ఎన్నికల కోడ్ ఉన్నందున తొందరగా బిల్లులు ఇవ్వడంతో పే బిల్ వచ్చిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జూన్ 6వ తేదీ తర్వాత బిల్లులు ఇచ్చిన వారికి జీరో బిల్లులు వచ్చాయని పేర్కొన్నారు. విద్యుత్ ధికారులు స్పందించి ఇకనైనా రీ బిల్లులు జీరో ఉన్నవి ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

నేడు రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - నారాయణపేట

132/33 కే వీ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు జిల్లాలోని కొన్ని మండలాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏ డీ ఈ నందకిషోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో వివిధ మండలాల కింద ఉన్న 33/11 కే వి సబ్ స్టేషన్లు కు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. మరికల్ మండలంలో మరికల్, అప్పంపల్లి, వెంకటాపూర్, ఎక్లాస్పూర్, కనమనూర్ .33/11 కేవీ సబ్ స్టేషన్లు కింద ఉన్న గ్రామాలు ధన్వాడ మండలంలో ధన్వాడ ,గున్ముక్ల ,గోటూర్, కొండాపూర్ 33/11కెవీ సబ్ స్టేషన్‌ల కింద ఉన్న గ్రామాలు నారాయణపేట రూరల్ కింద సింగారం, అప్పంపల్లి, చిన్నజెట్రం, కొల్లంపల్లి, కోటకొండ 33/11 కేవీ సబ్ స్టేషన్‌ల కింద ఉన్న గ్రామాలు ఉట్కూరు మండలం కింద నిడుగుర్తి 33/11 కేవీ సబ్ స్టేషన్ కింద ఉన్న గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. పైన తెలిపిన సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ నందకిషోర్ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

నేటి నుంచి ప్రజావాణి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తిరిగి జూన్, 10 వ తేదీ (సోమవారం) నుంచి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గత కొన్ని వారాలుగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, తిరిగి యథావిధిగా సోమవారం నుంచి ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలో తమ దరఖాస్తులను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అందరు సకాలంలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

11న లక్కీ డిప్ ..

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను ఈ నెల 11న ఉదయం 10:30 గంటలకు ఐడీఓసీ సమావేశపు మందిరంలో కలెక్టర్ బీ. ఎం. సంతోష్ లక్కీ డిప్ ద్వారా ఎం పిక చేయనున్నట్లు ఎస్సీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంకుగాను ఒకటవ తరగతి (నాన్ రెసిడెన్షియల్) 57 సీట్లు, ఐదవ తరగతి (రెసిడెన్షియల్) 59 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తప్పక హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

హమాలీ కార్మికుల సంక్షేమానికి ..
సమగ్ర చట్టం తీసుకురావాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అడ్డాలపై పనిచేసే హమాలీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చట్టం తీసుకొచ్చి వారి సంక్షేమానికి పాటుపడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి అన్నారు. ఆదివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ హమాలీలు నిత్యం నిర్మాణ రంగంలో వస్తు సేవల రవాణాలో వివిధ రకాల ఉత్పత్తి ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ తమ శ్రమను చెమటను ధారపోసి సంపదను పెంచుతున్నారని అన్నారు. అటువంటి హమాలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం, వారి రక్షణ కోసం ఎలాంటి చట్టాలను తీసుకురాకపోవడం బాధాకరమన్నారు. వివిధ రకాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలు కూడా వీరికి దరి చేరడం లేదన్నారు. ప్రజలకు కావలసిన అన్ని రకాల సేవలు అందించే హమాలీ కార్మికులకు మాత్రం నిలువ నీడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు . అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు పని ప్రదేశాలలో సేద తీరడానికి ప్రత్యేక అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 60 సంవత్సరాల పైబడిన ప్రతి హమాలీకి ప్రభుత్వమే పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో గాయపడిన కార్మికులకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, హమాలీ కార్మికులకు పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలలో తొలి ప్రాధాన్యం హమాలీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ, హమాలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, బాలకృష్ణ , నాయకులు రఘు , లక్ష్మన్న, రామకృష్ణ , గజేంద్ర , కళ్యాణ్ , వీరేష్ , నరసింహ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టుకు.. చేరుతున్న వరద నీరు

- ఇన్ ఫ్లో 3830, ఔట్ ఫ్లో 349

నవతెలంగాణ - ధరూరు

ఉమ్మడి పాలమూరు జిల్లాకు సాగు తాగు, నీటి అవసరాలకు వరప్రదాయినీగా మారిన ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు స్వల్పంగా వరదనీరు వచ్చి చేరుతుంది. కొన్ని రోజులుగా జూరాల ప్రాజెక్టుకు ఎగువన తెలంగాణ కర్ణాటక పరిసర ప్రాంతాలలో వర్షాలు కురవడంతో జూరాలకు వరదనీరు వచ్చి చేరుతోంది. ఆదివారం సాయంత్రానికి జూరాలకు 3830 క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని, గత సంవత్సరంలో వర్షాకాలం సీజన్లో ఆశించిన వర్షపాతం నమోదు కాకపోవడంతో కర్ణాటక జలాశయాలు పూర్తి స్థాయిలో నిండలేదు యాసంగికి ముందే జూరాలకు వరదనీరు నిలిపి వేశారు. ప్రాజెక్టులో నీటి నిలువలు దృష్టిలో ఉంచుకొని ఇక్కడ అధికారులు తాగునీటి అవసరాల కోసం ఏసయ్య సీజన్లో రెండవ పంటకు వారబంధి ద్వారా నీటిని విడుదల చేశారు ఒక్కొక్క దశలో జూరాల ప్రాజెక్టు డెడ్ స్టోరేజ్ దిశకు చేరుకుంది. తాగునీటి అవసరాల కోసం కర్ణాటక జల వ్యవసాయాల నుంచి ఒకటి పాయింట్ 8 టీఎంసీల నీటిని మే నెలలో అక్కడి అధికారులు విడుదల చేశారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో ఆదివారం సాయంత్రం పూర్తిస్థాయి నీటిమట్టం 318 పాయింట్ 516 మీ టర్లు కాగా ప్రస్తుతం నీటి నిలువ నాలుగు టీఎంసీల 618 నిధులు ఉండగా ఎగువ ప్రాంతం నుంచి 3830 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు.

కేరళ టీ హోటల్ ప్రారంభం



నవతెలంగాణ - అయిజ

అయిజ మున్సిపాలిటీ కేంద్రం లోని కర్నూల్ రోడ్‌లో నూతనంగా ఆదివారం కేరళ టీ హోటల్‌ను రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి , బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ, నాయకులు సుందరాజు , నిర్వాహకుడు వినోద్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు మృతి



నవతెలంగాణ - అయిజ

అయిజ మండల కేంద్రంలో సంత బజార్ వల్లూరు గాండ్ల నీలమ్మ (స్వతంత్ర సమర యోధులు) కీర్తిశేషులు వల్లూరు గాండ్ల అంపయ్య ధర్మపత్ని మాజీ కౌన్సిలర్ విజయ్ ప్రకాష్ జేజీఅవ్వ (96) శనివారం మధ్యాహ్నం 2: 20 లకు అంత్య క్రియలు ఆదివారం 1:0 గంటకు అయిజ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, రాజకీయ నాయకులూ సంకాపురం రా ముడు బీఆర్ఎస్ రామ చంద్ర రెడ్డి , జలగరి అశోక్ , బీజేపీ నాయకుడు రంగు శ్రీధర్, కాంగ్రెస్ తదితర నాయకులు , లాయర్లు , టీచర్లు , వ్యాపా రస్తులు, రైతులు, కూలీలు, పట్టణ ప్రజలు భారీ ఎత్తున అంతిమ సంస్కా రాలలో పాల్గొని కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు.

గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

- కలెక్టర్ బీ. ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఆదివారం గద్వాలలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల కేంద్రాల్లో గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరయ్యారు, గైర్హాజరైన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్, ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలని కలెక్టర్ పేర్కొ న్నారు. పరీక్ష ప్రారంభానికి ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు. ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన ప్రశ్నా పత్రాలు, ఓఎంఆర్ షీట్స్, జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం నిర్దేశించిన పెట్టెలలో సీల్ చేయాలని, రూట్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక వాహనంలో టీజీపీఎస్సీకి పంపనున్నట్లు పరీక్షల జిల్లా సమన్వయకర్త రామ్మోహన్ వివరించారు. మొత్తం 5234 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4200 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. 1034 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో డిపార్ట్మెంట్ అధికారితో పాటు అబ్జర్వర్లు విధులు నిర్వహించారని పేర్కొన్నారు. నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్, ముగ్గురు రూట్ అధికారులు, 51 మంది ఇతర అధికారులు పరీక్షలు సజావుగా జరిగేందుకు తమ బాధ్యతలు నిర్వర్తించినట్లు చెప్పారు.

అంతర్జాతీయ దృక్పథం సీపీఐ(ఎం)కే సాధ్యం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి



నవతెలంగాణ - అయిజ

విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగి సమాజ మార్పు కోసం పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు. ఆదివారం అయిజ పట్టణంలో స్థానికంగా ఒక ప్రైవేటు పాఠశాలలో ప్రారంభమైన రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం లోనే ప్రపంచంలో దోపిడీ, పీడనకు గురవుతున్న ఆధిపత్యానికి వ్యతిరేకంగా ప్రజలు, కార్మికులు చేసే పోరాటాలకు భారతదేశం బాసటగా నిలవాలని రాసుకున్నమని, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినదించిన మహోన్నతుడు కారల్ మార్క్స్ స్ఫూర్తితో సీపీఐ(ఎం) పార్టీ అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగి ప్రపంచంలో ఏ దేశంలో కార్మికులకు పీడితులకు అన్యాయం జరిగిన వారికి సంఘీభావంగా సీపీఐ(ఎం) పార్టీ ఉంటుందని అన్నారు. అగ్రదేశాలు యుద్ధకాంక్షతో సహజ వనరులు స్వయం సమృద్ధి కలిగిన దేశాలపై ఆధిపత్యం కోసం దాడులు చేస్తున్నారన్నారు. దాడులు యుద్ధాల ద్వారా ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యం పేదరికంలోకి నెట్టి వేస్తున్నాయన్నారు. పెట్టుబడిదారి సమాజం తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం ఒక్కో ఖండంలో ఒక్కో దేశంలో ఒక రకమైన విద్వేషాలు సృష్టిస్తుందని అన్నారు. ఒక దేశంలో మతం పేరున.. మరొక దేశంలో జాతుల పేరిట మరొక దేశంలో అభూత కల్పనల పేరుతో వివక్ష అసమానతలను పెంచి పోషిస్తాయన్నారు. కమ్యూనిస్టులు వసుదైక కుటుంబ భావనతో అంతర్జాతీయ దృక్పథాన్ని కలిగి ఉండి విశ్వమానవాళి శ్రేయస్సుకు నిరంతరం పోరాడతారని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశంలో వివిధ వర్గాల ప్రజల మధ్య ఐక్యత కోసం కృషి చేస్తూనే సమాజ మార్పు కోసం ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు నిర్దేశం చేశారు. ప్రపంచానికే మార్గదర్శి అయిన భారత రాజ్యాంగ పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో పార్టీ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, వడ్డేపల్లి మండల కార్యదర్శి ఏ.పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు , ఉప్పేర్ నరసింహ , అయిజ మండల కార్యదర్శి బీ.ఈశ్వర్ , రాజోలి మండల కార్యదర్శి విజయ్ కుమార్ , నాయకులు పెద్ద రాముడు, సవరన్న , రంగన్న , నాగరాజు , భీముడు, చిన్న నరసింహ , తిరుమలు, వీరేష్‌తో పాటు అయిజ , వడ్డేపల్లి, రాజోలి మండలాలకు చెందిన సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. 14 పరీక్ష కేంద్రాలలో వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గద్వాల్ జిల్లా కేంద్రంలో 5231 అభ్యర్థులకు గాను 4197 అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు చక్కగా సహకరించారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన నోడల్ ఆఫీసర్, డీ.ఎస్.పీ, సీఐలు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ముగిసిన వేసవి స్టడీ సెంటర్



గట్టు : మండలంలోని బల్గేర గ్రామంలో ఎంపీపీఎస్‌లో ఎం.వీ ఫౌండేషన్ మే1 నుంచి జూన్ 9-6-2024 వరకు వేసవి చదువుల పండుగ కార్యక్రమంలో భాగంగా బల్గేరలో యూత్‌తో విద్య నేర్పేందుకు యూత్ సెంటర్లను ఏర్పాటు చేశారు. తమ గ్రామాలలోనే స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యూత్‌తో గ్రామంలోని పిల్లలకు 40 రోజులు ఉచితంగా విద్యా నేర్పినందుకు ఆదివారం చివరిరోజు పిల్లల చదువుల కోసం నిరంతరం కృషి చేసిన యూత్‌కు సమ్మర్ స్టడీ సెంటర్ ముగింపు సందర్భంగా వడ్ల చిరంజీవిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొబిలైజర్ భాషా ఎం పీ ఫౌండేషన్ కార్యకర్త బాసు నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగులాంబ బాల, బ్రహ్మేశ్వర ఆలయాలను ఆదివారం అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, నటుడు కే. అశోక్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు.

విరివిగా ఆరుద్ర పురుగులు

- ఆనందంలో అన్నదాతలు
- ఔషధ తయారీలో 'ఆరుద్ర పువ్వులు' వినియోగం
- రసాయనాల పిచికారీతో కనుమరుగు



గట్టు : సంరక్షణ చర్యలు చేపట్టాలంటున్న నిపుణులుచూడగానే ముద్దొచ్చే రూపం.. ఎర్రని తివాచీ సున్నితత్వం.. ముట్టుకుంటే మాసిపోతాయేమోననిపించే అందం.. దానికి తోడు ఆపన్న హస్తాన్ని అందించడంలో వీటికి సాటేదీ లేదనడంలో అతిశయోక్తి లేదు.. అవేంటబ్బా అని ఆలోచిస్తున్నారా? అవేనండీ.. మన రైతునేస్తాలైన ఆరుద్ర పురుగులు.. వానలు ప్రారంభం కావడంతో ఈ పురుగులు దర్శనమిచ్చాయి. దీంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. కాలం కలిసొచ్చినట్లేనని, పంటలు బాగా పండుతాయని సంబురప డిపోతున్నారు. కీటక జాతికి చెందిన ఆరుద్ర పురుగులను 'మినుగులు', 'ఆరుద్ర పువ్వులు' అని పిలుస్తారు. కీటకాలను చూస్తేనే ఆమడదూరం పారిపోయేవారు సైతం వీటిని పట్టుకోకమానరు. తొలకరి వర్షాల అనంతరం 15 రోజులకు వచ్చే కార్తె ఆరుద్ర కార్తె.. కానీ ఈ కార్తె రాకముందే ఆరుద్ర పురుగులు రైతులను మురిపింపజేస్తున్నాయి. వీటికి, రైతులకు అవినాభావ సంబంధం ఉంది. మినుగులు విరివిగా కనిపిస్తే ఆ ఏడాదంతా స మృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయన్న నమ్మకం అన్నదాతల్లో ఉన్నది. అందుకే నాటి నుంచి నేటి వరకు ఆరుద్ర పువ్వుల ఆగమనాన్ని రైతులు శుభపరి ణామంగా భావిస్తారు. రైతుకు మేలు చేసే ఆరుద్ర అందానికే కాదు.. ఆపన్న హస్తాన్ని అందించడంలో తనకు సాటి మరెవరూ లేరని ఆరుద్ర మురిసిపోతుంది. తొలకరి దుక్కుల్లో పంటనాశన కీటకాలను ఈ మినుగురులు నాశనం చేస్తాయి. పంటను నాశనం చేసే కీటకాలతోపాటు వాటి గుడ్లను సైతం ఇవి తినేయడంతో మొక్కలు బలంగా ఎదిగి పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది. అన్నదాతకు తెలియకుండానే ఆయన కష్టాలను పాలుపంచుకుంటూ పంటను కాపాడుతుంది.

మందుల తయారీలోనూ..

ఆరుద్ర పువ్వులను ఆయుర్వేదిక్ మందుల తయారీలోనూ ఉపయోగిస్తారు. పురుగుల ద్వారా తీసే నూనెను హె ర్బల్ మెడిసిన్, వివిధ ఔషధాల్లోనూ వినియోగిస్తారు. పాన్‌మసాలా తయారీలోనూ ఈ నూనెను వాడతారు.

ఆలూరు గ్రామంలో చోరీ

- రూ.50వేలు, 6తులాల బంగారు అపహరణ



గట్టు : మండలంలోని ఆలూరు గ్రామంలో సరస్వతి నరసన్న గౌడ్ ఇంట్లో చోరీ జరిగింది. గట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సరస్వతి, నరసన్న గౌడ్ శుక్రవారం ఉదయం మన్యకొండకు వెళ్లారు. మరుసటి రోజు అనగా శనివారం సాయంత్రం ఏడు గంటలకు వారి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు, బీరువా తాళాలు , బీరువాలో ఉన్న బట్టలు చిందరవందరగా ఉన్నాయి. దీంతో గట్టు ఎస్ఐకు సమాచారం అందించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం రూ.50 వేలు , ఆరు తులాల బంగారు ఆభరణాలు అపహరించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళల ఆత్మరక్షణకు కరాటే..

- ఇండియా చీఫ్ సలాం బిన్ ఉమర్



మక్తల్ : మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని కరాటే వ్యవస్థాపకులు ఇండియా చీఫ్ సలాం బిన్ ఉమర్ అన్నారు. ఖేలో ఇండియా ఉమెన్స్ ఊషు సౌత్ జోన్ పోటీలకు ఎంపికైన డ్రాగన్ షోటోఖాన్ కరాటే - డు- స్పోర్ట్స్ వారి విద్యార్థులు మంచి క్రీడా మెలకువలను కనబరిచి జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు బాగల్కోట్ కర్ణాటకలో జరగబోయే సౌత్ జోన్ ఖేలో ఇండియాకు మక్తల్ పట్టణానికి చెందిన విద్యార్థులు అండర్ -16 ఇయర్స్ - 50 కేజీ బాలికల విభాగంలో సాదియా నాజ్మీన్, అండర్ 14 ఇయర్స్ - 35 కేజీ విభాగంలో హరిప్రియ, అండర్ 11 ఇయర్స్ -30 కేజీ విభాగంలో హాసిని, లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరాటే వ్యవస్థాపకులు ఇండియా చీఫ్ సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఖేలో ఇండియాలో మన నారా యణపేట జిల్లా విద్యార్థులు ఎంపిక కావడం చాలా గర్వ కారణం అని అన్నారు. మన దేశంలో మహిళలు ఆటపాటల్లో కాకుండా ఊషూలో కూడా మంచి క్రీడా నైపుణ్యాలను సాధించి ఖేలో ఇండియా లాంటి ఎంపికలలో పాల్గొని వారి కంటూ ఒక గుర్తింపును తెచ్చుకోవాలని , అనంతరం అమ్మాయిలు చదువు వంట గదులకే పరిమితం కాకుండా చాలా క్రీడల్లో చాలా ఉద్యోగాలలో అమ్మాయిలు ముందంజలో ఉన్నారని గుర్తుచేశారు. ఆత్మరక్షణకు కరాటే, ఊషు, జూడో, లాంటి విద్యను నేర్చుకుంటే మహిళలు, అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలను కొంతవరకు అరికట్టవచ్చని అన్నారు. ఖేలో ఇండియాకు ఎంపికైన విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఎగ్జామినర్ అంబ్రేష్, కరాటే ఉపాధ్యక్షులు కె. అంజన్ ప్రసాద్, ఊసు సెక్రటరీ, టోర్నమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ సలీం, కరాటే మాస్టర్లు ధనుష్ , నిహాల్ ,ధరణి , నవ్య శ్రీ, మనీష్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.